క్లుప్తంగా

దాసరోజుకు కళా విశారద అవార్డు


దాసరోజు శ్రీనివాస్

కొయ్యలగూడెం : కళా విశారద అవార్డు (2023)కు కాత్యాయని పీఠాధిపతి, బ్రహ్మశ్రీ దాసరోజు శ్రీనివాస రావు ఎంపికైనట్లు విశ్వకర్మ పీఠం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్ఎస్ మల్లేశ్వరరావు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా చుట్టుగుంటలో పోలేరమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఈనెల 19వ తేదీ ఈ అవార్డును అందజేస్తామన్నారు. ఆదివారం స్థానిక కాత్యాయని పీఠంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరుకు చెందిన విశ్వకర్మ పీఠం చారిటబుల్ ట్రస్ట్ మూడేళ్లుగా ఉగాదిని పురస్కరించుకొని పురస్కారాలు అందజేస్తోందని తెలిపారు. శోభాకృత్ నామ సంవత్సర ఉగాది పురస్కారం దాసరోజుకు దక్కిందన్నారు. సనాతన హైందవ సంస్కృతి సంప్రదాయాలను దేశంలో నలుమూలల విస్తరింప చేస్తున్న వ్యక్తులను ఎంపిక చేసి కళావిశారద అవార్డును అందచేస్తున్నామన్నారు.

ఘనంగా చిన్న చింతాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు


చిన్న చింతాలమ్మకు పూజలు చేస్తున్న మహిళలు

కొయ్యలగూడెం : తూర్పు పేట రామాలయం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ చిన్న చింతాలమ్మ అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం, అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు మామిళ్ళపల్లి సీతారాం ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు నూతన ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ రైతు నాయకులు రౌతు సూర్య రావు, గిరిజల సత్యనారాయణ, పల్లి బాల కృష్ణ, కోన నాగేశ్వరరావు, మూది సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం


బాధితులకు వస్తువులు పంపిణీ చేస్తున్న కర్పూరపు గోపాలకృష్ణ

వేలేరుపాడు : వేలేరుపాడు మండలంలోని కన్నాయిగుట్ట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన అగ్ని బాధితులకు దాతలు సాయం అందిస్తున్నారు. ఆదివారం వేలేరుపాడు బాలాజీ ట్రేడర్స్ యజమాని కర్పూరపు గోపాలకృష్ణ దుస్తులు పంపిణీ చేశారు. 27 గిరిజన కుటుంబాల పురుషులకు, మహిళలకు అవసరమైన దుస్తులు అందజేశారు. కుక్కునూరురు సీఐ సత్యనారాయణ పది రకాల వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కారం దారయ్య, గొంది నాగేశ్వరరావు, పోలిని శ్రీను, హెడ్ కానిస్టేబుల్ డానియోల్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ వెంకాయమ్మకు ఎమ్మెల్యే అభినందనలు


సర్పంచ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం : ఇటీవల ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి ఢిల్లీ స్థాయిలో అవార్డు అందుకున్న సర్పంచ్ తెల్లం వెంకాయమ్మను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆదివారం అభినందించారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుట్టాయగూడెం వచ్చిన ఎమ్మెల్యే బాలరాజును సర్పంచ్ వెంకాయమ్మ కలిశారు. ఈ సందర్భంగా అవార్డు రావడానికి చేసిన కృషిని వివరించారు. ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ వెంకాయమ్మను ఆదర్శంగా తీసుకుని అన్ని మండలాల్లోని సర్పంచ్‌లు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ఒంటి పూట బడుల షెడ్యూల్ విడుదల చేయాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వేసవి కాలంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే ఒంటిపూట బడుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర రావు కోరారు. ఆదివారం స్థానిక డెమోక్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వి.గంగాధర రావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కోసం అంగీకారం తెలిపిన ఉపాధ్యాయులకు వెంటనే కౌన్సెలింగ్ నిర్వహించి నియామక పత్రాలు ఇవ్వాలని కోరారు.

ప్రజల అభ్యున్నతే వైఎస్సార్ సీపీ లక్ష్యం

- ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు
- కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు
- దివంగత నేత వైఎస్సార్‌కు నివాళి

జంగారెడ్డిగూడెం : ప్రజల కోసమే పుట్టి, ప్రజల అభ్యున్నతి కోరుకుంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 12 ఏళ్ల పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ శ్రేణులందరికి ఎమ్మెల్యే ఎలీజా శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అలాగే 13వ ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందజేశారు. దివంగత నేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణాధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే అని అన్నారు. ఒక పక్కన సంక్షేమాన్ని అందిస్తూనే మరో పక్క అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. అనంతరం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఐసీడీఎస్ రీజనల్ చైర్మన్, ఏలూరు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వందనపు సాయిబాల పద్మ, వైస్ చైర్మన్లు కంచర్ల వాసవీ రత్నం, ముప్పిడి వీరాంజనేయులు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు, సొసైటీ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, కౌన్సిలర్లు నేకూరి కిషోర్, తడికమళ్ల మురళి, మేక రమాదేవి, కో-ఆప్షన్ సభ్యులు వెంప ఐజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు విలువనిచ్చే పార్టీ

కొయ్యలగూడెం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంపీపీ గంజిమాల రామారావు నివాసంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ డెల్టా బోర్డు చైర్‌పర్సన్ గంజిమాల దేవి, పార్టీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహానేత మరణంతో ఆయన ఆశయాలు అడుగంటుతున్న సమయంలో యువ నేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన బాసటగా నిలబడ్డారని ఆ సమయంలో నమ్మినవారే అన్ని విధాల ఆయనను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. కొలిమిన కాల్చిన బంగారానికే మన్నె అన్నట్లు జగన్ ఆటుపోట్లను తట్టుకొని నిలబడి ఈరోజు రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తున్నారన్నారు. కార్యకర్తలకు విలువ నిచ్చేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ కార్యకర్తలు మారిశెట్టి శ్రీనివాస్, చిటికెన నాగార్జున, పూలపల్లి రవి, కొనకళ్ల రాము, కొత్త అయ్యప్ప, తొండ రాజు, పోతు శ్రీరామమూర్తి, తదితరులచేతనే కేక్ కటింగ్ చేయించారు. మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా...

లింగపాలెం : బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని జెడ్పీటీసీ వడ్లాని హరినాథ్‌రాజు, పార్టీ మండల అధ్యక్షుడు కొఠారి మోహనరావు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కొత్తపల్లిలో జెడ్పీటీసీ హరినాథ్‌రాజు, మండల అధ్యక్షుడు కొఠారి మోహనరావు, ధర్మాజీగూడెంలో సొసైటీ చైర్‌పర్సన్ ఉప్పలపాటి వరప్రసాద్ ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేశారు. ఎంపీటీసీ వడ్లాని శ్రీలలిత, పార్టీ నేతలు బేతిన మధు, ఎం.రాఘవరావు, బాబురావు, భూపతి పుల్లయ్య, ఎం సత్యన్నారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెం వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా


ద్వారకాతిరుమలలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ వాసు , పార్టీ నేతలు


కొయ్యలగూడెం ఎంపీపీ నివాసంలో కేక్ కట్ చేస్తున్న కార్యకర్తలు


కొత్తపల్లిలో కేక్ కట్ చేస్తున్న హరినాథ్‌రాజు, మోహనరావు , పార్టీ శ్రేణులు


ధర్మాజీగూడెంలో కేక్ కట్‌చేస్తున్న సొసైటీ చైర్‌పర్సన్ వరప్రసాద్


ఏపుగుంటలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ

ద్వారకాతిరుమల : వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు ఆదివారం ద్వారకాతిరుమలలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పుప్పాల మురళీధరరావు నివాసం వద్ద పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఆ తర్వాత కేక్‌ను కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పేదల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, బొండాడ వెంకన్నబాబు, ఉక్కుర్తి వెంకట్రావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, కొల్లి సుబ్బారావు, దూలపల్లి ప్రసాద్, చిలుకూరి నాగసుబ్రహ్మణ్యం, ఏసుబాబు, గోపా నాగేశ్వరరావు, మానుకొండ కన్నయ్య, జంగా వెంకటకృష్ణారెడ్డి, దాసరి ఏసురత్నం, లక్కాబత్తుల సిద్ధిరాజు, డీజే రాజు తదితరులున్నారు.


జీలుగుమిల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు


కుక్కునూరులో కేక్ కట్ చేస్తున్న కుచ్చర్లపాటి నరిసింహరాజు, పార్టీ శ్రేణులు


పోలవరం మండలం పట్టిసీమలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

టి.నరసాపురం : వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలను మండలంలో ఆదివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఏపుగుంటలో పార్టీ కన్వీనర్ శ్రీనురాజు, తిరుమలదేవిపేటలో జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు పాల్గొని కేక్‌ను కట్‌చేశారు. దివంగత నేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీశ్రేణులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

కుక్కునూరు : వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం కుక్కునూరులో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి సొంతంగా పార్టీ పెట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కవోని ధైర్యంతో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. నిత్యం పేదల సంక్షేమం కోసం ఆలోచించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రిగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావు వినోద్, మాదిరాజు వెంకన్నబాబు, రంగరాజు, బట్టు వీరబాబు, రాయి సత్యనారాయణ, నకిరికంటి నరసింహరావు, మల్లెల చంటినాయుడు, సూర్ల రాము, వేల్పుల రవి, కుక్కునూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

చింతలపూడి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పరిపాలన సాగుతోందని ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి అన్నారు. చింతలపూడి స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. దివంగత నేత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి జరక్కుండా టీడీపీ అడుగడుగునా అడ్డు పడుతోందని విమర్శించారు. టీడీపీ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పోలవరం రూరల్ : పట్టిసీమ గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ, జెడ్పీటీసీ కలుం హేమకుమారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ విజయానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా..


కంసాలికుంటలో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు, నాయకులు

బుట్టాయగూడెం : పేదల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని కంసాలికుంటలో పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలరాజు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నిరంతరం ప్రజల్లో ఉన్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన నాటి నుంచి అవినీతి లేకుండా పారదర్శకంగా పాలన చేస్తూ విద్య, వైద్య రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతోపాటు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. నవరత్న పథకాలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని, వచ్చే ఎన్నికల్లో విపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని ఈ సందర్భంగా బాలరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, నాయకులు ఆరేటి సత్యనారాయణ, కరాటం కృష్ణస్వరూప్, కుక్కల గోపి, కలగర నాని, అనుపోజు మురళి, తెల్లం చిన్నారావు, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, సరియం లక్ష్మి, కుంజా దుర్గమ్మ, మొడియం రామలక్ష్మి, కె.వెంకటేశ్వరరావు, జోడే సత్యదుర్గాప్రసాద్, ఎంపీడీటీలు తెల్లం రమణ, అల్లూరి రామ్మోహన్‌రావు, కరాటం ఫణీంద్రకుమార్, నాయకులు సరియం చల్లయ్య, కోరం దుర్గారావు, కడియ్య, తెల్లం సింహాచలం, గాడి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో:

పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జీలుగుమిల్లి మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. జెడ్పీటీసీ మల్లం వసంతరావు, ఎంపీపీ కోర్సా పోచమ్మ, ఎంపీటీసీ ఎం. వెంకటలక్ష్మి, నాయకులు చందా ప్రసాద్, ప్రేమ్‌కుమార్, చాట్రాతి భవానీ శేఖర్, బొంతి రవితేజ, కొప్పుల సత్యనారాయణ, చిట్టిబొమ్మ శ్రీను, ఉప్పల రాంపండు, కొప్పుల ప్రసాద్, గంగుల రమేష్, కుసుమ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

150 మందికి కంటి పరీక్షలు

పోలవరం రూరల్ : బంగారంపేట గ్రామంలోని గౌతమి రెస్ట్ హౌస్‌లో గౌతమి నేత్రాలయ ట్రస్టు ద్వారా శ్రీరామ శక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పోలవరం డీఎస్పీ లతాకుమారి ప్రారంభించారు. శిబిరంలో 150 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 36 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. త్వరలో వారిని రాజమండ్రి గౌతమి నేత్రాలయ వైద్యశాలకు తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేస్తామన్నారు. అలాగే 65 మందికి కళ్లజోళ్లు ఉచితంగా అందిస్తామన్నారు. కాగా అలాగే దొరమామిడి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తే గిరిజనులకు ఉపయోగకరంగా ఉంటుందని డీఎస్పీ విజ్ఞప్తి చేయగా గౌతమి నేత్రాలయ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సతీష్ ప్రసాద్ స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీరామశక్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పప్పుల శ్రీనివాసరావు, సభ్యులు రమణ, మురళి, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న డీఎస్పీ

అగ్నిప్రమాద బాధితుడికి సహాయం


బాధితుడికి దుస్తులు అందిస్తున్న బీజేపీ నాయకులు

పోలవరం రూరల్ : మండలంలోని పేడ్రాల గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన తోకల నాగలక్ష్మణరావు కుటుంబానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరిబండి నాగరాజు ఆధ్వర్యంలో సహాయం అందించారు. 50 కేజీల బియ్యం, దుస్తులు, కూరగాయలు తదితర వస్తువులను అందించారు. బాధితుడికి తక్షణమే గృహం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొరగం వెంకటలక్ష్మి, మండల అధ్యక్షులు కామిశెట్టి నాగరాజు, ప్రధాన కార్యదర్శి చిలకా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ. 3.95 లక్షలకు లడ్డూ వేలం


పాటదారుడికి అమ్మవారి లడ్డూను అందజేస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం : రెడ్డిగణపవరంలో కనకదుర్గమ్మ జాతర మహోత్సవాల సందర్భంగా 5 రోజులపాటు పూజలందుకున్న లడ్డూ వేలం పాటను చివరి రోజును శనివారం రాత్రి ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ లడ్డూను హైదరాబాద్‌కు చెందిన గగన్ విహారి అనే యువకుడు రూ.3 లక్షల 95 వేలకు వేలంపాడి దక్కించుకున్నాడు. స్వామివారి వద్ద ఏర్పాటుచేసిన లడ్డూను లక్ష్మణాచారి అనే వ్యక్తి రూ.12,500 వేలంలో దక్కించుకున్నాడు. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన డీఎస్పీ లతాకుమారి, సీఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్సై ఎం.జయబాబుతో పాటు పోలీస్ సిబ్బందిని ఆలయ కమిటీవారు అభినందించారు.

పౌష్టికాహారం అందజేత

ఏలూరు రూరల్: రివర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆదివారం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు గొల్లాయిగూడెం ఏటిగట్టు పరిసరాల్లో నివసిస్తున్న పేద యానాదుల కుటుంబాలను సందర్శించారు. వీరిలో అధిక సంతానం కలిగి ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రెండు కుటుంబాలను గుర్తించారు. సోములమ్మ, రాములమ్మ అనే మహిళలు ఒక్కొక్కరూ ఆరు నుంచి ఏడుగురు సంతానం కలిగి ఉండడాన్ని గమనించి వారికి అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించారు. అనంతరం వారికి పౌష్టికాహారం అందించారు.

వివాద స్థలంలో ప్రవేశిస్తే చర్యలు

జంగారెడ్డిగూడెం : వివాదంలోఉన్న స్థలంలోకి ఎవరూ ప్రవేశించరాదని, విచారణ పూర్తయి తీర్పు వచ్చేంతవరకు ఎవరైనా ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కె.స్లీవజోజి హెచ్చరించారు. వివరాల ప్రకారం.. పట్టణంలోని ఆర్ఎస్ నెంబర్ 449లో కొయ్యలగూడెంకు చెందిన చిన్నం కోటేశ్వరరావుకు 5 సెంట్ల భూమి ఉంది. ఈ భూమిలోకి మద్దిపాటి భద్రం, తగరం ఇస్మాయేల్, తగరం శ్రీను, వసంతాటి మంగరాజు, పేరి ప్రసాద్, షాన్ బాషా, మరికొందరు నకిలీ పట్టాలు సృష్టించి అక్రమంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, తనకు న్యాయం చేయాలని కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై ఎం.సాగర్‌బాబు శాంతిభద్రతల దృష్ట్యా ఈ ఫిర్యాదును తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ చేసి విచారణ నిర్వహించాలని కోరారు. దీంతో ఈ కేసుకు సంబంధించి ఇరువర్గాలు ఈ స్థలంలోకి ప్రవేశించరాదని, ఈ నెల 16వతేదీ ఉదయం 11 గంటలకు సంబంధిత పత్రాలతో ఇరువర్గాలు తహసీల్దార్ కోర్టుకు హాజరు కావాలని మండల మేజిస్ట్రేట్ స్లీవజోజి ఆదేశించి నోటీసులు జారీ చేశారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

జంగారెడ్డిగూడెం : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థానిక సంస్థలకు సంబంధించి సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారం ఏలూరు లోని పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుంది. పోలింగ్ ఏర్పాట్లను ఆర్డీవో డాక్టర్ ఎం.ఝాన్సీరాణి, తహసీల్దార్ కె.స్లీవజోజి, ఎంపీడీవో కిరణ్‌కుమార్ పరిశీలించారు. పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్డీవో ఝాన్సీరాణి చెప్పారు.


పోలీస్ సిబ్బందికి సూచనలు చేస్తున్న జంగారెడ్డిగూడెం, పోలవరం డీఎస్పీలు కేవీ సత్యనారాయణ, కె.లతాకుమారి

పటిష్ట బందోబస్తు

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గట్టి బందోబస్తు ఏర్పా టు చేసినట్లు డీఎస్పీ కేవీ సత్యనారాయణ తెలిపారు. డీఎస్పీ కేవీ సత్యనారాయణ, సీఐ పి.బాలసురేష్‌బాబు, ఎస్సై ఎం.సాగర్‌బాబు బందోబస్తుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్‌లు ఏర్పాటు చేసి 144 సెక్షన్ విధించినట్లు డీఎస్పీ చెప్పారు. అలాగే వాహనాలనుకూడా 100 మీటర్ల దూరంలోనే పార్కింగ్ చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్, ఇంకు బాటిళ్లు తీసుకు రావడాన్ని నిషేధించామన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 169 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు, 16 మంది ఎస్సైలు, ఏఎస్సైలు 13 మంది, 69 మంది కానిస్టేబుళ్లు పోలింగ్ బందోబస్తు విధుల్లో పాల్గొంటారన్నారు.

ఓటింగ్‌లో పాల్గొననున్న ప్రజా ప్రతినిధులు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కార్యాలయంలో జరిగే పోలింగ్‌లో 184 మంది ప్రజాప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొననున్నారు. వీరిలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా, పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజులు ఓటు వేయనున్నారు. అలాగే మొత్తం 10 మండలాలకు సంబంధించి జెడ్పీటీసీలు, బుట్టాయగూడెం మండలం నుంచి 15 మంది ఎంపీటీసీలు, ద్వారకాతిరుమల మండలం నుంచి 19మంది, జంగారెడ్డిగూడెం మండలం నుంచి 18మంది, జీలుగుమిల్లి మండలం నుంచి 9 మంది, కామవరపుకోట మండలం నుంచి 16 మంది, కొయ్యలగూడెం మండలం నుంచి 19 మంది, కుకునూరు మండలం నుంచి 10 మంది, పోలవరం మండలం నుంచి 13 మంది, టి.నరసాపురం మండలం నుంచి 16 మంది, వేలేరుపాడు మండలం నుంచి 7 గురు ఎంపీటీలు ఓటు వేయనుండగా, జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ నుంచి 29 మంది కౌన్సిలర్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.